క్లుప్తంగా

ట్యాబ్‌ల పంపిణీ

గజపతినగరం: మండలంలోని ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను స్థానిక భవిత కేంద్రంలో ఎంఈఓ-2 సాయిచక్రధర్ మంగళవారం పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ మరుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు, గంగచోళ్లపెంట ఉన్నత పాఠశాల నుంచి ఒక విద్యార్థికి, అలాగే నలుగురు ఐఈడీ ఎస్ఎస్, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయు లకు ట్యాబ్‌లు అందజేశామన్నారు.

మంత్రి బొత్స కోలుకోవాలని పూజలు



పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుర్ల: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఇటీవల హైదరాబాద్‌లో గుండె శస్త్ర చికిత్స జరిగింది. ఆయన త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి చేరుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ మంత్రి వెంకటరమణ స్థానిక కోటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకాలు చేయించారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం



సచివాలయ భవనం పారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి

లక్కవరపుకోట: ఖాసాపేట గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన సచివా ల య భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఎంపీపీ గేదెల శ్రీని వాస రావు, పంచాయతీరాజ్ డీఈ ఓ, ఏఈలు స్వామినాయుడు, వీరలక్ష్మి, నాయకులు కోళ్ల కృష్ణ, మాధవరావు, కొత్తవలస మా ర్కెటింగ్ కమిటీ మెంబర్ కొట్యాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

లక్కవరపుకోట: చిరుధాన్యాలు సాగుచేసే అక్కచెల్లెళ్లకు జిల్లా సహకార బ్యాంకు నుంచి పూర్తి సహకారం అందిస్తామని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటచినరామునాయుడు తెలిపారు. మార్లాపల్లి గ్రామంలో డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, భారత చిరుధాన్యాల సమైఖ్య సంయుక్తంగా మంగళవారం జీవవైవిధ్య పండగ నిర్వహించింది. డీసీసీబీ చైర్మన్‌తో పాటు డీసీసీబీ సీఈఓ కె.జనార్దన్ అతిథులుగా హాజరయ్యారు. చిరుధాన్యాల సాగుచేసే అక్కచెల్లెళ్ల సంఘానికి ఇప్పటికే సుమారు రూ.4 కోట్లతో చిరుధాన్యాల ప్రోసెసింగ్ యూనిట్ మంజూరు చేశామని, అలాగే చిరుధాన్యాల సాగుచేసే సన్న,చిన్న కారు రైతులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమ కో-ఆర్డినేటర్ టి.ఎస్.ఎస్.కె.పాత్రో, సబల స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ కె.సరస్వతి, చిరుధాన్యాల సాగు ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ జోగినాయుడు పాల్గొన్నారు.

తప్పుడు మాటలు సరికాదు

దత్తిరాజేరు: గత టీడీపీ ప్రభుత్వంలో నీరు- చెట్టు పనులు చేయకుండానే టీడీపీ మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ బిల్లులు చేసుకున్నారని.. అటువంటి వ్యక్తి అభివృద్ధి పనులు చేస్తున్న తమపార్టీ నాయకుల మీద తప్పుడు మాటలు ఆడడం సరికాదని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చొరవతో పోలవంగర గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ రూ.4లక్షలు తన ఎంపీ ల్యాడ్స్ నుంచి మంజూరు చేశారని చెప్పారు. ఈ నిధులతో గ్రావెల్ రోడ్డు పనులకు చుక్కపేట రామునాయుడు చెరువు నుంచి కంకర తరలించడానికి ఈనెల 10వ తేదీన కొన్ని ట్రాక్టర్లను ఎంగేజ్ చేసుకున్నామని తెలిపారు. అయితే ఈ ట్రాక్టర్లలో టీడీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ట్రాక్టర్ కూడా ఉందని, అయితే ఆయన ట్రాక్టర్ ద్వారా గ్రావెల్‌ను రోడ్డు పనులకు తరలించకుండా గ్రామంలో విక్రయించుకున్నారని అన్నారు. అలా చేయడం సరికాదని పోలవంగర గ్రామానికి చెందిన జిల్లా టెలికాం మెంబర్ దత్తి చిరంజీవి హెచ్చరించడంతో టీడీపీ మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ అధికారులకు ఫోన్లుచేసి రోడ్డు కోసం అక్రమంగా మట్టి తవ్వేస్తున్నారని,పనులను ఆపాలని వారిని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు పాల్గొన్నారు.

పశువుల వ్యాన్ బోల్తా

బొండపల్లి: మండలంలోని బోడసింగిపేట పెట్రోల్ బంకుకు సమీపంలో జాతీయ రహదారి- 26పై మంగళవారం అక్రమంగా పశువులు తరలి స్తున్న వ్యాన్ అదుపు తప్పి బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గజపతినగరం నుంచి విజయనగరం వైపు వెళుతున్న వ్యాన్ వేగంగా వస్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న ఓ ఆవు రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై బోల్తా పడిన వ్యాన్‌తో పాటు, పశువులను పక్కకు తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

గ్రంథాలయాలు... విజ్ఞాన భాండాగారాలు



చీపురుపల్లి పట్టణంలోని ఆశయ రూరల్ లైబ్రరీలో తాము గీచిన చిత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కొత్తవలస జూనియర్ కళాశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ భీమశంకర్



జామి గ్రంథాయంలో నెహ్రూ చిత్రపటం వద్ద విద్యార్థులతో కలిసి నివాళి అర్పిస్తున్న ఎంఈఓ గంగరాజు తదితరులు

గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే భాండాగారాలని, సరస్వతీ నిలయాలని పలువురు వక్తలు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అన్ని శాఖా గ్రంథాలయాల్లో మంగళవారం ప్రారంభమయ్యాయి. బొండపల్లి మండ లంలోని దేవుపల్లి గ్రామంలోని శాఖా గ్రంథాలయం, గుర్ల, జామి, గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి, కొత్తవలస, ఎల్.కోట, గంట్యాడ మండల కేంద్రాల్లోని శాఖా గ్రంథాలయాల్లో, చీపురు పల్లి పట్టణంలోని ఆశయ రూరల్ లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేయడంతో పాటు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి గ్రంథాలయ అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపతినిధులు, ఎంఈఓలు,ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రంథాయాల సేవలను సద్వినియోగించుకోవాలని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. గంట్యాడ మండలంలోని కొఠారుబిల్లి కేజీబీవీలో విద్యార్థినులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

– బొండపల్లి/గుర్ల/జామి/గజపతినగరం/శృంగవరపుకోట/కొత్తవలస/లక్కవరపుకోట/గంట్యాడ/చీపురుపల్లి/దత్తిరాజేరు



గంట్యాడలో ర్యాలీ చేస్తున్న గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు



కొత్తవలస గ్రంథాలయంలో విద్యార్థులతో కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామి



గుర్లలో ర్యాలీ చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకుడు సన్యాసినాయుడు, లైబ్రేరియన్ రామారావు



గజపతినగరంలో గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సాయిచక్రధర్, లైబ్రేరియన్ స్వప్న,తదితరులు



దత్తిరాజేరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రంథాలయ వారోత్సవాల ఆహ్వాన పత్రాలు అందజేస్తున్న లైబ్రేరియన్ రాజు



చీపురుపల్లి శాఖా గ్రంథాలయంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



ఎస్.కోట లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు



బొండపల్లి మండలం దేవుపల్లి గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ సూర్యనారాయణ



ఎల్.కోటలో విద్యార్థులకు గ్రంథాలయాల సేవలను వివరిస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో మాట్లాడుతున్న కొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రమీల

సంక్షేమ ప్రదాత జగన్‌ను దీవించండి



లక్కవరపుకోట: ఖాసాపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మెరకముడిదాం: బుదరాయవలసలో పల్లె నిద్ర చేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



మెరకముడిదాం: బుదరాయవలసలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలంతా దీవించాలని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో మంగళవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ సచివాలయాల వద్ద బోర్డులను ఆవిష్కరించారు. అలాగే స్థానిక నాయకులు, గ్రామపెద్దల సమక్షంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. గ్రామాల్లో సమస్యలపై ప్రజలతో చర్చించారు. నాయకులంతా సహపంక్తి భోజనం చేసి, అనంతరం పల్లె నిద్ర చేశారు. మెరకముడిదాం మండలం బుదరాయవలసలో జెడ్పీ చైర్మన్, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. చీపురుపల్లిలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే సమగ్రాభివృద్ధి సాధించగలమన్నారు. వేపాడ మండలం వల్లంపూడి, ఎస్.కోట మండల కేంద్రం, లక్కవరపుకోట మండలంలోని ఖాసాపేటలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఇంటికీ పథకాలు పారదర్శకంగా చేరేలా వ్యవస్థను మార్చిన నాయకుడు జగన్ అని, పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



గుర్ల: ఆనందపురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకుడు సన్యాసినాయుడు



చీపురుపల్లిరూరల్(గరివిడి): కొండపాలెంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేపాడ: వల్లంపూడిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



గజపతినగరం: పురిటిపెంటలో పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



చీపురుపల్లి: చీపురుపల్లి-4 సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు



గంట్యాడ: కొఠారుబిల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



కొత్తవలస: కొత్తవలస సచివాలయం-4లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జామి: జామి సచివాలయం-3 పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



బొండపల్లి: కనిమెరకలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోట సచివాలయం-4లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గడప గడపకూ సంక్షేమం

లక్కవరపుకోట: రాష్ట్రంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం లక్కవరపుకోటలో మంగళవారం రాత్రి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్‌ని ఆశీర్వదిం చాలని ప్రజలను కోరారు. ఎంపీపీ గేదేల శ్రీనివాసరావు, నాయకులు కూరాకుల సూరితాత, జె.డి.కె.అప్పలరాజు, ఎస్.కె.మదీన, దొడ్డు రాంబాబు, పిల్ల ల జ్యోతీరాం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: మండలంలోని బుధరాయవలస గ్రామంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, కాలువలను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ గతంలో గ్రామానికి తాను వచ్చినప్పుడు సర్పంచ్, ఇతర పెద్దలు కలిసి గ్రామం మధ్యలో నుంచి గెడ్డ వాగు ఉందని, వర్షాకాలంలో ఇబ్బందులు ఎదరవుతున్నాయని కాలువ నిర్మించాలని కోరారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటప్రకారం కాలువలు, సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయ కులు తాడ్డి వేణు గోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్. కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, టి.హరిబాబు, స్థానిక సర్పంచ్ తమ్మినాయుడు, ఎంపీటీసీ గంగయ్య, పాల్గొన్నారు.

ఇది చేతల ప్రభుత్వం..



మహిళలకు పథకాల బుక్‌లెట్‌లు అందజేస్తున్న ఎంపీ బెల్లాన

చీపురుపల్లి: గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా తమది మాటల ప్రభుత్వం కాదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చేతల ప్రభుత్వం నడుస్తోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని సచివాలయం-4 పరిధి విజయాకాలనీలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పథకాలను వివరించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సచివాలయం -4 పరిధిలోని ప్రజలకు ఈ నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.16 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందజేశామని చెప్పారు. ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బెవర ఉమాకుమారి, ఎంపీటీసీ ఇప్పిలి సుధారాణి, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, గిరడ రాందాసు, బెల్లాన త్రినాథరావు, మల్లెంపూడి శ్రీనివాసరావు, లోకేష్, ఇప్పిలి గోవింద పాల్గొన్నారు.

నేడు ఇసుక వేలం

దత్తిరాజేరు: ఇటీవల అక్రమంగా తరలిస్తుండగా సీజ్ చేసిన ట్రాక్టర్ ఇసుకను ఎస్.భూర్జవలస పోలీస్ స్టేషన్‌లో బుధవారం వేలం వేయనున్నట్లు ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. ఉదయం10 గంటల కు నిర్వహించే వేలం పాటలో పాల్గొనదలచిన వారు 91211 09461, 94917 68627 నంబర్లను సంప్రదించి, హాజరు కావాలని సూచించారు.

ఘనంగా బాలల దినోత్సవం



లక్కవరపుకోట: కేజీబీవీలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి విజయచంద్ర



శృంగవరపుకోట: శాంతినికేతన్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్: పుర్రేయవలస పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు

భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవా రం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్ర ప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వ హించి విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. చాచా నెహ్రూ తదితర దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు సాంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. ఎస్.కోటలోని శాంతినికేతన్ స్కూల్ లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అతిథిగా హాజరయ్యారు. ఎల్.కోట కేజీబీవీలో కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయచంద్ర, బొండపల్లి మండలం కనిమెరక ప్రాథమిక పాఠశాలలో గజపతినగరం ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు బాలలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా 'బాలల హక్కులను కాపాడుదాం- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం' అనే వాల్‌పోస్టర్లను చీపురుపల్లిలోని శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో డీఎస్పీ ఏఎస్.చక్రవర్తి, జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ చైర్మన్ పి.చిట్టిబాబు ఆవిష్కరించారు.

– చీపురుపల్లి /బొండపల్లి/ గజపతినగరం /శృంగవరపుకోట/ చీపురుపల్లిరూరల్/వేపాడ/లక్కవరపుకోట/కొత్తవలస



చీపురుపల్లి:గాయత్రీ కళాశాలలోబాలల హక్కుల పరిరక్షణ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ చక్రవర్తి



గజపతినగరం : గజపతినగరంలో మాట్లాడుతున్న ఎంఈఓ సాయిచక్రధర్



లక్కవరపుకోట: జమ్మదేవిపేట జ్యోతిరావుపూలే పాఠశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ప్రాత్రో



చీపురుపల్లిరూరల్(గరివిడి): కాపుశంభాం హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీరాములు



వేపాడ: ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు



బొండపల్లి: కనిమెరకలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాది శ్రీనివాసరావు



వేపాడ: గురుకుల బాలికల పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా ,ఉద్యోగులు